www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 02, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 165 | పేజీలు: 08 | వెల: 5/

## ఆ ఆరుగురుని విచారించడానికి గడువు కావాలి

- సుప్రీంకోర్టును కోరిన స్పీకర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీం కోర్టును మరో 8 వారలు గడువును స్పీకర్ కోరారు. సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరా యింపు ఎమ్మెల్యేలను మాత్రమే స్పీకర్ విచారిం చారు. మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి స్పీకర్ గడువు కోరారు. సుప్రీం కోర్టులో స్పీకర్ పిటిషన్ ఇంకా అడ్మిట్ కాలేదు. మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి, 3 నెలల సమయం వృథా చేశారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలను విచారించ కుండా కావాలని సాకులు చెప్తున్నారని.. అదనపు గడువు ఇవ్వకుండా, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ కేవియట్ పిటిషన్ వేసింది.

### కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి

## ఆలయంలో తొక్కిసలాట



- 9 మంది భక్తులు మృతి
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం
- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

శ్రీకాకుళం, నవంబర్1 (వార్త వేదిక సూర్య): శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన మిగతా 2లో..

### కాశీబుగ్గ మృతుల కుటుంబాకు

## లోకేశ్ పరామర్శ

- ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం ప్రకటన
- క్షతగాత్రులకు 3లక్షల చొప్పన అందిస్తామని హామీ

శ్రీకాకుళం,నవంబర్ 1(వార్త వేదిక సూర్య):శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల మిగతా 2లో..

## కారు షెడ్డుకు పోయింది

- సొంత చెల్లెలిని ఇంటి నుంచి పంపిన కేటీఆర్
- కేంద్ర మంత్రిగా ఉండి కిషన్ రెడ్డి ఎందుకు నిధులు తీసుకురాలేదు?
- బిల్లా రంగాలు ఆటోలలో తిరిగి మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారు
- బోరబండ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్1(వార్తవేదిక సూర్య): గత ఎన్నికల్లో అజారుద్దీన్ ను గెలిపిస్తే మంత్రిని చేస్తామని మాట ఇచ్చాం. జూబ్లీహిల్స్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్ ను మంత్రి పదవి ఇచ్చి మీ ముందుకు తీసుకొచ్చా.

కారు షెడ్డుకు పోయిందని బిల్లా రంగాలు ఆటోలలో తిరిగి మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఇవాళ కొత్తగా జూబ్లీహిల్స్ లో సమస్యలు వచ్చినట్టు మాట్లాడుతున్నారు. సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని మీ ముందుకు వస్తున్నారు. 2007 లో పీజేఆర్ ఆకస్మికంగా చనిపోతే ఏకగ్రీవంగా చేయాలంటే అభ్యర్థిని పెట్టి ఎన్నికలు తెచ్చిన దుర్మార్గుడు కెసీఆర్. పేదలను ఆదుకున్న చరిత్ర పీజేఆర్ ది.


ఇక్కడి బస్తీల్లో ఏ తలుపు తట్టినా పీజేఆర్ సాయం పొందినవారే ఉంటారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆరెస్ ఈ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? ఈ పరిస్థితికి కారణం మీరు కాదా? ఇప్పుడు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని కల్లబొల్లి మాటలు చెప్తే ఇక్కడి జనం నమ్మరు. మాయమాటలు చెప్పే మీలాంటి వాళ్లకు ఇక్కడి ప్రజలు బుద్ధి చెప్తారు.అందరికీ రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ కాదా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి మిమ్మల్ని ఆదుకున్నది కాంగ్రెస్ కాదా? ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సన్నబియ్యం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది నిజం కాదా? ఉచిత బస్సు రద్దు చేయాలని బీఆరెసోళ్లు మాట్లాడుతున్నారు. ఇదీ వాళ్ల గలీజ్ బుద్ధి. 2014 నుంచి వాళ్లు ఒక్క ఆడబిడ్డకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. మా ప్రభుత్వంలో సీతక్క, కొండా సురేఖను మంత్రి పదవులు ఇచ్చాం. శిల్పారామం దగ్గర మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్టాల్స్ ఇచ్చాం. మున్సిపల్ మంత్రిగా ఉండి కూడా కేటీఆర్ మీ సమస్యలు పరిష్కరించలేదు.

బీజేపీ కిషన్ రెడ్డి ఇవాళ కొత్తగా సమస్యలు ఉన్నట్టు మాట్లాడుతున్నారు. ఈ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రిగా ఉండి కిషన్ రెడ్డి ఎందుకు నిధులు తీసుకురాలేదు? బోరబండకు వచ్చి ఎందుకు సమస్యలు పరిష్కరించలేదు?బీజేపీ, బీఆరెస్‌ది ఫెవికాల్ బంధం.


ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని మిగతా 2లో..

## క్రియేటివిటీ హబ్‌గా హైదరాబాద్

- వీఎఫ్ఎక్స్, గేమింగ్ అభివృద్ధికి 'కో క్రియేటర్'గా ప్రభుత్వం
- రండి... ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేద్దాం
- "ఇండియాజాయ్ 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు




హైదరాబాద్,నవంబర్ 1(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ కేవలం "ఐటీ రాజధాని"గా మాత్రమే కాదు, భారతదేశపు "క్రియేటివిటీ హబ్"గానూ తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్(టీవీఏజీఏ) సంయుక్తాధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐసీలో రెండ్రోజుల పాటు "ఇండియాజాయ్ 2025" పేరిట నిర్వహించనున్న "ఇండియాస్ ప్రీమియర్ మిగతా 2లో..




### రేవంత్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకు

## భయపడేది లేదు

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పతనం ఖాయం
- రేవంత్ నకిలీ వాగ్దానాలు, బెదిరింపు రాజకీయాలు జూబ్లీహిల్స్ ఓటమితోనే అంతమవుతాయి
- జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోతే, 500 రోజుల్లో కేసీఆర్ తిరిగి సీఎం అవుతారు- కేటీఆర్
- గతంలో ఎంతో మంది నియంతలు పతనమయ్యారు.. తర్వాత రేవంతే
- జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ గెలవబోతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్1 (వార్త వేదిక సూర్య): రేవంత్ రెడ్డి బెదిరింపులకు ఎవరూ భయపడరని తేల్చిచెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్లో నిర్వహించిన భారీ రోడ్‌షోలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ బెదిరింపులకు తెలంగాణ ప్రజలు తలవంచరని ఆయన స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలు రద్దు చేయాలని చూస్తే, ఇదే జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారని హెచ్చరించారు. రేవంత్‌లాగా ఎగిరిపడుతున్న ఎంతో మంది నియంతలు పతనమయ్యారని.. దీనికి రేవంత్ రెడ్డి కూడా మినహాయింపు కాదని తేల్చిచెప్పారు. ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఎవరైనా కాంగ్రెస్ నేతలు ప్రజలను భయపెడితే.. తెలంగాణ భవన్ ఎల్లప్పుడూ తెరిచే ఉంటుందని హామీ ఇచ్చిన కేటీఆర్.. వారి సంగతి తాము చూసుకుంటామని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ విజయం ఖాయమైపోయిందని అన్నారు కేటీఆర్. ఇప్పటి వరకు వచ్చిన సర్వేలన్నీ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన దానికంటే రెట్టింపు మెజార్టీ రాబోతోందని వెల్లడించారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం గోపినాథ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కొన్ని కోట్ల విలువైన భూమిని కాపాడటంలో గోపినాథ్ కృషి మరువలేనిదని చెప్పారు. మిగతా 2లో..

## వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్




హైదరాబాద్,నవంబర్ 1(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్‌కు మిగతా 2లో..

### 3 నుంచి నిరవధికంగా

## కాలేజీల బంద్

- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల అల్టిమేటం




హైదరాబాద్,నవంబర్ 1(వార్త వేదిక సూర్య):ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిం పులపై ప్రభుత్వం ఆదివారం అంటే 2వతేదీలోగా నిర్ణయం తీసుకోక పోతే.. ఈ నెల 3 నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తా మని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ మిగతా 2లో..



## కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

- మానవమేధస్సుకు అది సరితూగేది కానేకాదు
- సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు
- రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు
- అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం
- విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ

అమరావతి,నవంబర్ 1(వార్త వేదిక సూర్య): కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ.. మిగతా 2లో..



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సీఎం వినతి

హైదరాబాద్,నవంబర్ 1(వార్త వేదిక సూర్య): తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ మిగతా 2లో..

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం
- ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్



హైదరాబాద్,నవంబర్ 1(వార్త వేదిక సూర్య): అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రేవంత్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అయితే.. గోపినాథ్ అకాల మరణంతో ఈ ఎన్నిక వచ్చిందన్న ఆయన.. తన భర్తను తలుచుకొని సునీత కన్నీరు పెట్టుకుంటే కూడా కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఫైరయ్యారు. సిగ్గులేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లను కూడా రాజకీయం చేస్తోందని ఆయన మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూడా విఫలమైందని కేటీఆర్ ఫైరయ్యారు. మహిళలకు, వృద్ధులకు నెలకు రూ.4వేలు పెన్షన్.. యువతులకు స్కూటీలు, యువతకు రూ.2,500 ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ.. పురుషులపై రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పైగా కేసీఆర్ ఇచ్చిన కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు లేవు, రంజాన్, క్రిస్మస్ కానుకలను కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసిందని మండి పడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. నిరుద్యోగ భృతి నెలకు రూ.4 వేలు ఇస్తామని వాగ్దానం చేసి.. నెరవేర్చలేకపోయిందని ఫైర్ అయ్యారు. అటు.. రేవంత్ రెడ్డిది కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. బీజేపీతో పేగు బంధం ఉందని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తుండటంతో ప్రజలు భయపడుతున్నారని చెప్పారు. తప్పుల మీద తప్పులు చేస్తున్న రేవంత్ సర్కార్‌కు.. జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారని స్పష్టం చేశారు కేటీఆర్. బీఆర్ఎస్‌కు భారీ విజయం దక్కబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతే, 500 రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా తిరిగి వస్తారని చెప్పారు.

# క్రియేటివిటీ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కాంగ్రెగేషన్”ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్‌తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుం దన్నారు. భారతదేశ మొత్తం వీఎఫ్ఎక్స్ అవుట్‌పుట్‌లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శన మన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు.

అంతర్జాతీయప్రమాణాలతోకూడిన ఇమేజ్ టవర్‌ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబులిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్‌కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రిం చేదిగా కాకుండా “కో క్రియేటర్”గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టంతో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్యం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

# 3 నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

(మొదటి పేజీ తరువాయి)

బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రస్తుతం రూ.1200 కోట్ల ఇవ్వాలని అడిగాం. మిగిలిన బకాయిల చెల్లింపులపై రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరాం. కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు.. ఇంకా రూ.900 కోట్లు దీపావళికి ఇవ్వాలని అడిగాం. నవంబరు ఒకటి నాటికి పెండింగ్ బకాయిలు మొత్తం ఇవ్వాలని కోరాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందరినీ కలిశాం. అధికారులు మా విజ్ఞప్తిని పెడచెవిన పెట్టారు. మమ్మల్ని ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తోంది. మా మీద విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వృత్తి విద్యా కాలేజీలు నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్ చేస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. రేపటిలోగా మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. బంద్ సమయంలో పరీక్షలు వాయిదా వేయాలి. నవంబర్ 6న అన్ని కాలేజీల స్టాఫ్, సిబ్బందితో కలిసి దాదాపు లక్ష మందితో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తాం. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం. ఒకటి.. రెండు కాలేజీలకు ఎందుకు బకాయిలు చెల్లించారు. 10శాతం లంచం తీసుకొని ఇచ్చారా. ఆ కాలేజీలపై విచారణ జరపాలి. అత్యంత ఫ్రాడ్ జరిగే దగ్గర విచారణ జరపాలి. ఎమ్మెల్యేలు, అధికారుల ఇళ్ల ముట్టడి చేస్తాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం‘ అని రమేష్‌బాబు తెలిపారు.

# కారు షెడ్డుకు పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సొంత చెల్లెలిని ఇంటి నుంచి పంపిన కేటీఆర్.. సునీతమ్మను మంచిగా చూసుకుంటాడా? ఇవన్నీ వాళ్ల చెల్లెలే బయటకు వచ్చి చెబుతుంది. ఏ ఆడబిడ్డయినా పుట్టింటిపై ఆరోపణలు చేయదు. ఎంత కష్టపెడితే ఆ ఆడబిడ్డ వీళ్ల బాగోతం బయటకు వచ్చి చెబుతుంది?

సొంత చెల్లికి అన్నం పెట్టని వాడు పిన్నమ్మ కూతురికి బంగారు గాజులు పెడతారంటే నమ్ముతారా? మీ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు పెట్టాలని అడుగుతున్నారు. విజయ యాత్రకు మళ్లీ వస్తా. ఈ చౌరస్తాకు పీజేఆర్ చౌరస్తాగా పేరు పెట్టుకుందాం. మీ ప్రాంతంలో పుట్టిపెరిగిన నవీన్ ను గెలిపించండి. ఈ ప్రాంతాన్ని నేను అభివృద్ధి చేస్తా.

మీ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత నవీన్ తీసుకుంటాడు. మీ మధ్యలో ఉండి మీ సమస్యలు పరిష్కరిస్తాడు. మీకు అండగా ఉండి మీకు సేవ చేస్తాడు. మీరు ఆశీర్వదిస్తే వందల కోట్లతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా. నవీన్ ను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించండి.

# కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. ‘ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను’ అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ



దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

## కాశీబుగ్గ మృతుల కుటుంబాకు
# లోకేశ్ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3లక్షల చొప్పున సాయం చేస్తామని ప్రకటించారు. కాశీబుగ్గలోని ఘటనా స్థలితో పాటు, పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో ఉదారతతో 94 ఏళ్ల వృద్ధుడు సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. ఇంత మంది భక్తులు వస్తారని ఎవరూ



ఊహించలేదు. బారికేడ్లు ఏర్పాటు చేసినా రద్దీ కారణంగా సరిపోలేదన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి, ఎమ్మెల్యే, అధికారులను అప్రమత్తం చేశాం. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

ప్రజలకు దేవుడిని దగ్గర చేయాలనే సదుద్దేశంతో ఈ ఆలయం నిర్మించారు. తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, సిబ్బందిని ప్రశ్నిస్తాం అని అన్నారు. పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 16 మందికి ప్రాణాపాయం లేదు. తీవ్రగాయాలైన వారికి మెరుగైన చికిత్స అందిస్తాం అని లోకేశ్ తెలిపారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కృత్రిమ మేథ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేథ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷–డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్య్రం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించ కూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను నియంత్రించటం కష్టమైందన్నారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు.

# దారిద్య్ర రహిత రాష్ట్రంగా కేరళ



**అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన**

**వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం**

**కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన**

**అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్**

తిరువనంతపురం,నవంబర్1 (వార్త వేదిక సూర్య): దారిద్య్ర రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ’ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశ మైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ పక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతిశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ**

**మైలార్దేవ్‌పల్లి పాఠశాలలో అవగాహన కార్యక్రమం**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరమని ఐసిడిఎస్ శేర్లింగంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ తెలిపారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల అలవాట్లు సమాజానికి తీవ్ర ప్రమాదమని, విద్యార్థులు చిన్న వయసులోనే ఇలాంటి వ్యసనాల నుండి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. శనివారం మైలార్దేవ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "మాదకద్రవ్యాల వినియోగం - వాటి వల్ల కలిగే నష్టాలు" అనే



అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక ప్రభావాలపై వివరణాత్మకంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులు మరియు పోలీసు విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ – విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. వారు చట్టపరమైన చర్యలు, శిక్షలు, మరియు నిరోధక చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో మైలార్దేవ్‌పల్లి పోలీసు అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు


**ఆత్మకూరు (ఎం), నవంబర్ 01 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ 165 , 166 బూత్‌లలో విస్తృతంగా పర్యటించారు.ప్రతి ఇంటిని సందర్శించి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి,కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు చెయ్యి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజా మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టేకోల హనుమంతు,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతరబోయిన భాస్కర్, సారగండ్ల నరేష్, కట్టేకోల రాము, మల్లం మణిదీప్, కోరే మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** మండలంలోని దేశ్ ముఖి గ్రామంలో బిఆర్ ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయనను శాలువ



పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్,మాజీ సర్పంచ్ లు పర్నె మల్లారెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, బండి కృష్ణ, దా రెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం, మాజీ ఎంపిటిసి మొగిలి పాక యాదగిరి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, నాయకులు పెద్దిరెడ్డి యాదగిరి, కలుకూరి శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, రేవల్లి శ్రీను, భీమగోని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.







# క్రీడలు శరీర దారుణ్యానికి ఎంతో దోహదం..

**ఎన్టీఆర్ విద్యాసంస్థల చైర్మన్ నారా భువనేశ్వరి..**

**ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో ప్రారంభమైన క్రీడోత్సవాలు**

**మొయినాబాద్ మున్సిపాలిటీ, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** క్రీడలు శరీర దారుణ్యానికి ఎంతో దోహదపడతాయని ఎన్టీఆర్ విద్యాసంస్థల చైర్మన్ నారా భువనేశ్వరి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హయత్ నగర్ సమీపంలో గల గండిపేట పుట్టిన ఎన్టీఆర్ విద్య సంస్థల్లో నిర్వహిస్తున్న మూడు రోజుల క్రీడోత్స వాలు శనివారము ఉస్సాంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమా నికి విద్యాసంస్థల చైర్మన్ నారా భువనేశ్వరి సీఈవో రాజేంద్ర కుమార్ సిఓఓ గోపి లు పాల్గొని అభివృద్ధి ప్రజ్వలన చేసి కాగడతో క్రీడలను ప్రారంభించారు సందర్భంగా బెలూన్లను గాలిలోకి వదిలి విద్యార్థులతో వివిధ క్రీడలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్రీడలు ఎంతో చేస్తాయని తెలిపారు . ఎన్టీఆర్ విద్యాసంస్థల నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిని ఇచ్చే విధంగా ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆమె సూచించారు క్రీడలు ఆడడం వలన శరీర దారుణ్యానికి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు విద్యుత్‌తో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు పాల్గొన్నప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు.


ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు స్థాయికి ఎదగడం ఎంత గర్వకారణంగా ఉందని ఆమె తెలిపారు చదివిన కొంతమంది విద్యార్థులు విదేశాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి ఉండడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు ఎన్టీఆర్ విద్య సంస్థలో చదివిన ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆమె పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు ఈ క్రీడోత్సవాలను పాల్గొన్న ఆయా పాఠశాలల విద్యార్థులందరూ విజయవంతం చేయాలని సూచించా. రూ. మూడు రోజులపాటు జరిగే విగ్రోడోత్సవాలలో ఆయా పాఠశాలల నుంచి 3,000 మంది విద్యార్థులు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని సూచించారు విద్యార్థులందరికీ సౌకర్యాలు కల్పించడం జరిగి ందని తెలిపారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్టీఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు సిబ్బంది చూసు కోవాలని తెలిపారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుంద ని ఇందులో పాల్గొన్న వారందరిని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర కుమార్ సిఓఓ గోపి ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు. ప్రిన్సిపల్ ఎస్ జె రెడ్డి. డైరెక్టర్ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్ నర్సింలు ఏవో సురేష్ అధ్యాపకులు వివిధ కళాశాలల చైర్మన్ లు మున్సిపల్ లు విద్యార్థులుపాల్గొన్నారు.

# సబ్ రేషన్ షాప్ ప్రారంభించిన తహశీల్దార్...

**మోత్కూరు,నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ( 6వ, వార్డు) ప్రజలు గత కొన్ని ఏళ్లుగా ప్రతి నెల రేషన్ సరుకులు సమకూర్చుకోవడానికి రేషన్ షాప్ కి రవాణా సౌకర్యం లేక పోవడం తో ఇందిరానగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఇటీవల తీసుక పోవడంతో కలెక్టర్ ఈ నెల 1 నుండి ఇందిరానగర్ లో రేషన్ సరుకులు అందజేయాలని సంబంధిత శాఖ డి సి ఎస్.ఓ, తహశీల్దారులకు ఆదేశాలు జారీ చేయడంతో తహశీల్దార్ రేషన్ షాప్ పాయింట్ కాలనీ ప్రజల సౌకర్యార్థం కాలనీ ప్రజల సూచనతో కాలనీ మధ్యలో ఏర్పాటు చేయించి శనివారం నాడు తహసీల్దార్ పి.జ్యోతి గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అనుగుణంగా ఇక్కడ షాప్ ఏర్పాటు చేశామని ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ కాలనీ ప్రజలు, వృద్ధులు, వికలాంగులకు సంతోషకరమైన నిర్ణయం తీసుకొని, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు చిత్ర పటానికి ఆ కాలనీ పాలాభిషేకం చేశారు. కాలనీవాసులకు ఇబ్బందులు తొలగించిన కలెక్టర్ కు ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ





కార్యక్రమంలో జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్,, ఇంచార్జి రేషన్ షాప్ డీలర్ గార్లపాటి లక్మయ్య, ఆ కాలనీ వాసులు గడ్డం నర్సింహ్మా, కందుకూరి బిక్షం,, దాసరి నరేష్, జిట్ట సాయి కుమార్, కందుకూరి ప్రకాష్, గడ్డం రమేష్,,కందుకూరి మురళి, దాసరి కనకయ్య, గడ్డం స్వామి, దాసరి నవీన్ కుమార్, దాసరి యాదయ్య, జిట్ట లక్మయ్య, కందుకూరి నర్సయ్య, కొంపెల్లి నర్సింహా, వంగాల యాదగిరి, జిట్ట మల్లేష్, దాసరి నర్సింహ్మా,, గడ్డం మల్లేష్,,వంగాల ముత్తయ్య, బుశిపాక సత్తయ్య, పందుల యాదగిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లా ఓరియంటేషన్ & యాంటీ ర్యాగింగ్ ప్రోగ్రాం

**ఎల్ బి నగర్, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** TGSWR మహిళా లా కాలేజ్ ఫర్ ఉమెన్ ఎల్ బి నగర్ లా ఓరియంటేషన్ %ధ% యాంటీ ర్యాగింగ్ ప్రోగ్రామ్ 1/11/2025న నివేదిక ఈ కార్యక్రమం దీపం వెలిగించడంతో ప్రారంభమైంది. ఇది అర్థవంతమైన మరియు ఉత్తేజకరమైన కార్యక్రమానికి నాంది పలికింది. గౌరవనీయ అతిథులు ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, లా డీన్ మరియు హెచ్ ఓ డి, ఎల్ బి నగర్ ఏసీపీ కృష్ణయ్య, సరూర్ నగర్ సీఐ సైది రెడ్డి, మరియు ఎస్ఐ శిరీష ఈ కార్యక్రమానికి హాజరై, విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయత్నాలలో రాణించడానికి ప్రేరేపించే మరియు ప్రోత్సహించే అంతర్దృష్టితో కూడిన ప్రసంగాలు చేశారు. విద్యార్థులు ర్యాగింగ్ వ్యతిరేక ప్రమాణం చేశారు, గౌరవం మరియు విలువలను నిలబెట్టుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. సమాజంలో మెరుగైన భవిష్యత్తు మరియు స్థానాన్ని పొందేందుకు దాని సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ, న్యాయశాస్త్రంలో ప్రొఫెషనల్ కోర్సును అనుసరించడం యొక్క




ప్రాముఖ్యతను వక్తలు నొక్కి చెప్పారు. వారి జ్ఞానం మరియు మార్గదర్శకత్వం యొక్క మాటలు విద్యార్థులపై శాశ్వత ప్రభావాన్ని చూపాయి, వారి లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయడానికి వారిని ప్రేరేపించాయి. ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది. ఇది ఐక్యత మరియు దేశభక్తిని సూచిస్తుంది. మా కార్యదర్శి కృష్ణ ఆదిత్య, జె స్ సార్, జోనల్ మేడం, అధ్యాపక సభ్యులు, మరియు ఈ కార్యక్రమం యొక్క గొప్ప విజయానికి దోహదపడిన విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

**నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రజా భవన్ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శనివారం జిహెచ్ఎంసి అధికారులు మరియు బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కొత్త పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంకా



డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని, అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం తీసుకు



రావడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి, అనిల్ గుప్తా, జంగా రెడ్డి, సతీష్ రెడ్డి, సాయి హర్ష, బల్ల శివ, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్‌పై జిఎస్టి విధించాలి, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**సిఐటియూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్**

**ఆత్మకూరు (ఎం),నవంబర్ 01 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రజల నిత్యావసర ధరలకు కారణమవుతున్న పెట్రోల్ డీజిల్ పై ప్రభుత్వాలు వసూలు చేస్తున్న 70% టాక్స్ ని రద్దుచేసి 50 రూపాయల లోపే లీటర్ కి పెట్రోల్ అందించాలని, సిఐటియూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. స్థానిక పీఎస్ ఫంక్షన్ హాల్ లో, పెండెం సత్యపాల్ నగర్ లో ఆత్మకూరు సిఐటియూ మండల 11 వ మహాసభ మండల కన్వీనర్ కూరెళ్ళ కిష్టయ్య అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముందు ఆత్మకూరు మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని ,కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అన్నింటి పైన జీఎస్టీ విధించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై మాత్రం జీఎస్టీ విధించలేదని కారణం ఏంటని ప్రశ్నించారు. జిఎస్టి విధిస్తే 18 శాతం వసూలు చేయాల్సి వస్తుందని కానీ నేడు యదేచ్ఛగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 70% వసూలు చేసి ప్రజల రక్తమాంశాలను జలగల్లాగా పీలుస్తున్నారని విమర్శించారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికులకు నష్టం చేసి విధానాల అవలంబిస్తూ వచ్చిందని నేడు




నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు.

మరోవైపు కార్మికుల రోజువారీ కనీస వేతనం 178 రూపాయలు ఉంటే సరిపోతుందని కేంద్ర ఫ్లోర్ లెవెల్ మినిమం వేస్ కమిటీ ప్రకటించిందన విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం అమలు కాకపోగా నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని అరికట్టాలని డిమాండ్ చేశారు . 2014లో ఒక బేరల్ క్రూడ్ ఆయిల్ 115 డాలర్లు ఉండగా 54 రూపాయలకు లీటర్ పెట్రోల్ కాగా నేడు 65 డాలర్లకు ఒక బేరల్ క్రూడ్ ఆయిల్ దొరుకుతున్న పెట్రోల్ ధరలు మాత్రం 110 రూపాయలు ఉన్నదని ఇంతకంటే మోడీ దోపిడి ఇంకో ఉదాహరణ అవసరం లేదన్నారు.ఒకే దేశం ఒకే పన్ను అంటూ దేశంలో అన్నింటిపై జీఎస్టీ పెట్టిన మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ కి మాత్రం ఎందుకు జిఎస్టి పెట్టలేదని వెంటనే జీఎస్టీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు ముందు సిఐటియు జెండా సీనియర్ కార్మికుడు మేడే యాదయ్య జండావిష్కరణ చేయగా ఈ మహాసభలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష , కార్యదర్శులు కొంపల్లి జ్ఞానేశ్వర్ , రాగటి శ్రీను నాయకులు సుధగాని రమేష్, కల్వల లక్ష్మయ్య,నరసింహ ,లలిత, లక్ష్మి, సైదులు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు...



**కోరుట్ల, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి. ఆర్. గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ హైదరాబాదు లోని ఇంద్ర పార్క్ నుండి ప్రారంభమై బషీర్బాగ్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పూలమాల వేసి అనంతరం మాట్లాడారు.

ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ పి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో దయ్యాల అనుమంతు, మామిడి గంగ నరసయ్య బంగారు ప్రమోద్ బడుగు భూమేష్, ర్యాలీలో పాల్గొన్న వారందరితో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎంఎస్పి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బొల్లి అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**కోరుట్ల, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ, మండల శాఖ, భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఇండియన్ ఆర్మీ & ఆపరేషన్ సిందూర్ పై అనుచిత వాక్యాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్ల పెల్లి సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధావేణి మహేష్, మాజీ కౌన్సిలర్ మదవేణి నరేష్, పెండం గణేష్, జిల్లా సీనియర్ నాయకులు తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్,మాసం ప్రసాద్, ఉపాధ్యక్షూలు ఉరుమల్ల నరేష్ గిన్నెలా అశోక్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్ పట్టణ ప్రెసిడెంట్ సాయి చందు, గోపు ప్రశాంత్, బీజేవైఎం నాయకులు శేఖర్, సంతోష్ రెడ్డి నవీన్, సాయి, వెంకటేష్ బీజేపీ పట్టణ శాఖ & బీజేవైఎం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు సిమెంట్ ఐరన్, ధరలకు తగ్గింపు ఇవ్వాలి

**- తహశీల్దార్.**


**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధితో పాటు మండల వ్యాప్తంగా ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఐరన్ , ఎలక్ట్రికల్ దుకాణ యజమానులు జీఎస్టీ తగ్గింపు ధరలకే ఇవ్వాలని తహశీల్దార్ పి. జ్యోతి అన్నారు. శనివారు నాడు ఎలక్ట్రికల్, ఐరన్ యజమానులతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలు నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు ఐరన్, ఎలక్ట్రికల్ దుకాణాల యజమాన్యాలు ధరలు తగ్గింపు చేసి, ఆయా లబ్ధిదాలకు అండగా నిలవాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ కే. సతీష్ కుమార్ మాట్లాడుతూ జిఎస్టి



తగ్గినందున స్టీల్, సిమెంట్ దుకాణాల యాజమాన్యాలు ఒక్కొక్క సిమెంట్ బస్తాకు 30 రూపాయలు తగ్గించాలన్నారు. అదే విధంగా స్టీల్, ఎలక్ట్రికల్, శానిటేషన్, మేస్త్రి యజమానులు ప్రతి ఒక్కరూ అందుబాటులో ధరలకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలాజీ, సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి: ఎస్.ఇ శ్రీనాథ్ పదవీ రమణ, ఘనంగా వీడ్కోలు

**సంగారెడ్డి, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా విద్యుత్ సూపరిం డెంట్ ఇంజనీర్ (ఎస్ ఇ) శ్రీనాథ్ పదవీరమణ ను . సంగారెడ్డిలోని ఐఐటి ఆడిటోరియంలో శనివారం నాడు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ




సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు ,సీనియర్ జర్నలిస్టు బి. వెంకటేశ్వర్లు. పాల్గొని మాట్లాడుతూ గత 35 ఏళ్ల నుంచి శ్రీనాథ్ ఉద్యోగ రీత్యా తాను ఎక్కడున్నా నిబద్ధతతో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు అనంతరం వెంకటేశ్వర్లు ఆయనను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ,సి ఇ. లతోపాటు ఎస్ఇ లు వెంకన్న, మోహన్, రవికుమార్, డి ఇ జనప్రియ, ఏ.డీ.ఈ లు , ఎఇ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రక్త కొరతలేని సమాజాన్ని నిర్మించుటకు యువత ముందుకు రావాలి

**మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్**



**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన సాలమ్మ అనే మహిళకు కాలు విరిగింది. ఆమెను వైద్య చికిత్స నిమిత్తం నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి కామనేని ఆసుపత్రి కి కుటుంబ సభ్యులు తీసుకెళ్లగా అక్కడ ఆపరేషన్ బి. పాజిటివ్ రక్తం అవసరం ఉండి తనకు ఫోన్ చేయగానే తాను శనివారం నాడు అక్కడ వెళ్లి 42వసారి రక్తదానం చేసినట్లు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ, పితృదేవోభవ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్ తెలిపారు.

ఈ సందర్భంగా నవీన్ మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించుటకు యువత ముందుకు రావాలని కోరారు. పేద ప్రజలకు సరైన సమయంలో రక్తం అందుబాటులో లేక అనేకమంది ఆకాల మరణం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద ప్రజలను కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏలాంటి బి.పాజిటివ్ రక్తం అవసరం ఉన్నప్పుడు తాను రక్తదానం చేస్తున్నానని తెలిపారు.

## కంచనపల్లి-సదర్శాపురం బస్ స్టేజీల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**మోత్కూరు: నవంబర్ 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం సదర్శాపురం- గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు నుండి యాదాద్రి జిల్లా వలిగొండ వరకు కలిపే కొత్తగా గత మూడేళ్ళ నుంచి జాతీయ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి కావొస్తున్న కూడా రహదారిపై ఏలాంటి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదర్శాపురంబి కంచనపల్లి స్టేజిల వద్ద గ్రామానికి మలుపు తిరిగే ప్రదేశంలో వాహనాలు అత్యధిక వేగంతో వెళుండడం, రహదారి పైన గ్రామం ఉన్నట్లు సూచించే బోర్డులు



లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, హైవే నిర్మాణ సమయంలోనే తాము అధికారులు, కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చామని ఆ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వదిలేశారని ఆవేదన వ్యక్తంచేశారు.. కనీసం స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్లు కూడా వేయలేదని అన్నారు.

ఈ నిర్లక్ష్యం మూలంగా ఆయా గ్రామాల నుండి ప్రధాన రహదారిపైకి వచ్చే వాహనదారులు కనిపించకపోవడంతో ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని వారు తెలిపారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు ఆర్.అండ్

బి.శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని 'ఆయా గ్రామాల ముందుంది' అనే సూచిక బోర్డులు, స్టేజీలు ఉన్న దగ్గర వైట్ లైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## సుద్దాల ట్రాక్టర్ యూనియన్ రెండవ కార్యవర్గ నూతన కమిటీ ఎన్నిక

**సుద్దాల శ్రీ హనుమాన్ నూతన కమిటీ ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు మబ్బు యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక.**

**గుండాల, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ రెండు వర్గాలుగా నియమించిన సందర్భంగా రెండవ వర్గానికి నుత్తనంగా ఎన్నుకోబడిన మబ్బు యాదగిరి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా మబ్బు యాదగిరిని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మబ్బు యాదగిరి మాట్లాడుతూ నూతన అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు హనుమాన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు అన్నారు.

ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కు ఉన్న సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తానని పెరుగుతున్న ఇంధనం ధరలు విడిభాగాల ధరలు మరియు రిపేరు ఖర్చులు అధికమై ట్రాక్టర్ ఓనర్స్ కు పెనుబారంగా మారుతున్నాయని దాన్నీ అధిగమించే విధంగా ప్రభుత్వాలు సబ్సిడీలు అందించాలని రైతులకు భారం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం



వివిధ సభ్యులు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యమగాని బాలు గౌడ్,తుంగ నరేష్,గడ్డమీది బలరాం గౌడ్,మరాఠీ రమేష్, మురారి రాజు, అంగడి రవి,తోటకురి మహేష్,ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ట్రాక్టర్స్ యజమానులు డ్రైవర్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ స్నాక్స్ అందజేసిన విద్యార్థినీ ...

**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా పదోతరగతి చెందిన కన్నెబోయిన మాధవి తన జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జన్మదిన వేడుకలను పాఠశాలలో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అల్పాహారం అందించిన మాధవికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య ,లింగయ్య ,ప్రణతి తదితరులు పాల్గొన్నారు.




## ఆరుగాలం శ్రమ రైతు కన్నీరు

**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జామచెట్ల బావి గ్రామానికి చెందిన మర్రి నారాయణ అదే గ్రామానికి చెందిన బీసు మల్లికార్జున్‌కు చెందినటువంటి 2 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం సాగు చేస్తున్నాడు... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో ఉన్నట్టు వంటి ఉత్తరాది చెరువు అలుగు పోయడంతో గత మూడు రోజులుగా నీట మునిగిన ఈ వరి పైరును రైతు నారాయణ శనివారం కట్టలు కడుతూ తాను ఆరు గాలం పంట పండించిన సగం వృధా కావడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నారు.



## ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోని అధికారులు


**మోత్కూరు, నవంబర్ 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామం నుండి ఎక్స్‌రోడ్ వరకు ఉన్న ఆర్.అండ్.బి రోడ్డు వాహనదారులకు ప్రమాదంగా మారింది. రోడ్డుకు అతి సమీపంగా మూడు బావులు ఉండగా, ఇటీవల భారీ వర్షాలతో రోడ్డు ఒక పక్కభాగం కోతకు గురై మరింత ప్రమాదకరంగా



ఏర్పడింది. ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వాలని ప్రయత్నిస్తే వాహనాలు క్షణాల్లోనే బావిలో పడే పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది.. ఇప్పటికే రోడ్డుకు ప్రక్కన ఉండాల్సిన మూడు ఫీట్ల మట్టి , నాలుగు అడుగుల మేర కిందకు దిగిపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారని. పరిస్థితిని గమనిస్తున్న స్థానికులు తెలిపారు. ప్రమాద స్థాయి త్రీవతను గుర్తించి రక్షణ గోడ ఏర్పాటు చేయవల్సిన అధికారులు. కేవలం ఎర్ర రిబ్బన్ కట్టి 'జాగ్రత్త' అని సూచించడం వరకే పరిమిత మయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. .గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా, అధికారులు మాత్రం శాశ్వత పరిష్కారం చూపకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎవరైనా ప్రాణాలు కోల్పోతేనే అధికార యంత్రాంగం కదులుతుందా? అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా .ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరంగా ఉన్న బావుల వద్ద (రోడ్డు పక్కన) రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## హత్యా రాజకీయాలను ఖండించండి

**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** హత్య రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. శనివారం నాడు కేంద్రంలో ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును దుండగులు ఇంట్లోనే హత్య చేయడాన్ని సీపీఎం మండల కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన చరిత్ర రామారావుకు ఉందన్నారు.



హత్య రాజకీయాల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు పొందలేరని, పాతర్లపాడు గ్రామంలో ఆదర్శ నేతగా ఉన్న రామారావును ఉదేశ్యపూర్వకంగానే దారుణంగా హతమార్చడం జరిగిందని అన్నారు. నేరపూరిత రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని, హత్యచేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సైదులు కుటుంబానికి ఆర్థిక చేయూత

**మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య):** సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకుడు మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కొల్లు సైదులు ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సైదులు కుటుం బాన్ని శనివారంనాడు సుశృత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు పరామర్శించారు.. అనంతరం 10.000( పదివేలు) . రూపాయలు ఆర్థికసహాయం చేశారు.. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గనగాని. నర్సింహ్మా గౌడ్. ప్రధాన కార్యదర్శి పురుగుల రమేష్. జిల్లా ఈసీ సభ్యులు. కోక బిక్షం .గౌరవ అధ్యక్షులు.రఘువర్ధన్ నాయకులు యాదగిరి రెడ్డి .యుగేందర్ , శ్రీపతి గణేష్ ,యాదగిరి, ప్రవీణ్, సోమయ్య., నాగరాజు, ఉపేందర్, రమేష్, నరేష్, చరణ్. తదితరులు పాల్గొన్నారు.



# 29,30 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

## 29న కార్మిక ప్రదర్శన

నల్లగొండ,నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య): సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు ఈనెల 29 30 తేదీలలో నల్గొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలిపారు. శనివారం సీఐటీయూ నల్గొండ పట్టణ విస్తృతస్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల పోరాటాల సారధి సిఐటియు నల్లగొండ జిల్లా 13 వ మహాసభలు పోరాటాల పురిటీగడ్డ నల్లగొండపట్టణంలో 2025 నవంబర్ 29,30 తేదీలలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభలలో జిల్లాలోని 33 మండలాల నుండి జిల్లావ్యాపితంగా వివిధ యూనియన్స్ నుండి 500 మంది ప్రతినిధులు, అఖిల భారత మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు.

ఐక్యత పోరాటం నినాదంతో 1970 లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మికవర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది. సిఐటియు కేవలం కార్మికుల హక్కులే కాకుండా, రైతాంగము, వ్యవసాయ కార్మికులు, సామాజిక సంఘాల పోరాటాలకు సంఘీభావంగా అండగా నిలుస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతికంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నది. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా 2020 సంవత్సరంలో పార్లమెంట్లో బిల్లు 29 కార్మిక చట్టాలను రద్దు పరిచే విధంగా పార్లమెంటులో చట్టం తెచ్చి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు ప్రయత్నిస్తున్నది ఈ విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాల ఫలితంగా వాటిని నివారించగలుగుతున్నాం. స్వాతంత్రం నాటినుండి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే విమానయానం ఓడరేవులు టెలికం ఇన్సూరెన్స్ బొగ్గు గనులు బ్యాంకింగ్ ఉక్కు పరిశ్రమలు అన్నింటిని కారు చౌకగా (అంబానీ ఆదానీలకు) కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతు దేశ




సంపదను సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు సయ్యద్ హాశం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పరిశ్రమలతో పాటు 73 షెడ్యూల్డ్ పరిశ్రమలలో గత ఏడు సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోలను సవరించటం లేదు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అశా, అంగన్వాడీ మధ్యాహ్నభోజన కార్మికులు, విఓఏ, ఉపాధి హామీ, ఫీల్డు అసిస్టెంట్ లతో పాటు అనేక రకాలు పార్ టైమ్, గౌరవ వేతన ఉద్యోగులకు వేతనాలు పెంచటం లేదు. భవన నిర్మాణం, హమాలీ, ట్రాన్స్పోర్టు, కార్మికులు సంక్షేమము గాలికి వదిలేసినది. అన్నిరకాల అసంఘటిత కార్మికుల హక్కులు కాలరాయబడుతున్నది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు అనేక వాగ్దానాలు చేసినది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాగ్దానాల అమలు కు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్మిక వర్గం తీవ్ర అసంతృప్తికి గురి అవుతున్నదని అన్నారు.జిల్లాలో రాబోవు రోజుల్లో కార్మికుల పక్షాన మరిన్ని పోరాటాలు ఆందోళనలు నిర్వహించేందుకు 2025 నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు వేదికగా కానున్నాయి.

ఈ మహాసభలో కార్మికుల ఆర్థిక, సామాజిక సమస్యలపై చర్చలు జరగనున్నాయి. కార్మిక, కర్షక మైత్రి ద్వారానే పాలకుల దుష్ట విధానాలను తిప్పికొట్టగలమని అన్నారు.మహాసభల ప్రారంభం రోజు నవంబర్ 29న పట్టణంలో జరిగే కార్మిక ప్రదర్శన లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, పల్లె నగేష్ కత్తుల యాదయ్య భీమనపల్లి శంకర్ మిరియాల శ్రీవాణి,నాగరాజు, తౌడోజు రాజు, వెంబడి వెంకన్న సాగర్ల మల్లయ్య, దొమ్మాటి సైదులు, పందుల లింగయ్య, షేకావత్, వీరాబాబు, తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి

మోత్కూరు, నవంబర్ 01(వార్త వేదిక సూర్య): బాల్య వివాహ, విముక్తి భారతదేశం కోసం స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూచొరవ చూపాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య అన్నారు. శనివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలపై శనివారం నాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలుచోట్ల బాలయ్య వివాహాలు జరుగుతున్నాయని, ఈ వివాహాలను అరికట్టే విధంగా స్కోప్ సంస్థ డైరెక్టర్ బండి సాయన్న నేతృత్వంలో ఈ దీపావళి నుండి గణతంత్ర దినోత్సవం 2026 వరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు కునగళ్ల మల్లేశం, కానుగంటి శ్రీశైలం, విజయ లక్ష్మి, ఎండి మౌలానా, కళాశాల అధ్యాపకులు కదారు నర్సింహ్మ రెడ్డి,విజయలక్ష్మి, లింగయ్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీం కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం అందజేసిన సుప్రజ హాస్పిటల్ నాగోల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్

మోటకొండూరు,నవంబర్ 01(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సమయంలో కరెంట్ షాక్ తో అకాల మరణం చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలములోని నాంచారిపేట గ్రామనికి చెందిన మహమ్మద్ కరీం కుటుంబానికి మానవత్వం తో ముందుకు వచ్చి తక్షణమే 20 వేల ఆర్థిక సహాయాన్ని



సుప్రజ హాస్పిటల్ నాగోల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సుధాకర్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మదార్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ శర్మ, శిగ అంజయ్య, మాజీ సర్పంచ్ కల్లూరి సత్యనారాయణ, గంధమల్ల గిరి, ముస్కు బాల్ రెడ్డి, గంధమల్ల లింగస్వామి, జగదీష్, రహీం, బురాన్, మదార్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు

## పోచంపల్లికి సబర్బన్ సర్వీసును ఏర్పాటు చేయాలి



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 01(వార్త వేదిక సూర్య): పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లికి ఆర్టీసీ సబర్బన్ సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శనివారం ఎస్ టి సెల్ నాయకులు బిజిలి కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రంనికి భూదాన్ పోచంపల్లికి దేశ విదేశీయులు సందర్శిస్తుంటారని, మండల పట్టణము నుండి వ్యాపారస్తులు,ఉద్యోగులు, విద్యార్థులు గ్రామస్తులు హైదరాబాద్కు వెళ్తుంటారని తెలిపారు. పోచంపల్లికి సభర్బన్ సర్వీసును ఏర్పాటు చేస్తే అందరికీ బాగుంటుందని, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో డెటాల్ తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- విద్యార్థిని మాధవి ఆత్మహత్య గల కారణాలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్వీ నాయకులు

దేవరకొండ, నవంబర్ 1(వార్తా వేదిక సూర్య): విద్యార్థిని మాధవి ఆత్మహత్యాయత్నం బాధాకరం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల తిరుమలగిరి(సాగర్) మండలం జివి చెట్టు తండాకు



చెందిన 10వ తరగతి విద్యార్థిని మాధవిని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. 23 నెలల్లో 110 మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి లేరు అని అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,జనీబాబా, తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి సైన్స్ టెస్ట్ విద్యార్థుల్లో సైన్స్ అవగాహన పెంచుతుంది

**- ఎంఈఓ కే.అరుంధతి**

నల్లగొండనవంబర్ 1 (వార్తా వేదిక సూర్య): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్గొండ ఎంఈఓ కే అరుంధతి పోస్టర్ ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతూ.. చెకుముకి సైన్స్ టెస్ట్ అనేది విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్సు పరిజ్ఞానాన్ని బయటకు తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని నేటి సమాజంలో విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి మూఢనమ్మకాలకు దూరంగా ఉండడం కోసం సైన్స్ విలువలను తెలుసుకోవాలని వారన్నారు ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో వచ్చే మూఢనమ్మకాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి విద్యార్థులు సైన్స్ అవగాహన పెంచుకొని వాళ్ళ తల్లిదండ్రులని సైన్స్, మూఢనమ్మకాల మధ్యన వ్యత్యాచాలని అర్థమయ్యే విధంగా తెలియజేయాలని వారన్నారు విద్యార్థుల్లో సైన్స్ అవగాహన పెరిగితే రానున్న కాలంలో వారి జీవన విధానంలో అనేక మార్పులు వస్తాయని మూఢనమ్మకాలకు దూరంగా ఉండి




నమ్మకం మూఢనమ్మకం మధ్య వ్యత్యాసాలు తెలుసుకోవాలని వారన్నారు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జంజరాల సైదులు మాట్లాడుతూ..

చెకుముకి సైన్స్ టెస్ట్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ 07 పాఠశాల స్థాయి నవంబర్ 21మండల స్థాయి నవంబర్ 28 జిల్లాస్థాయి డిసెంబర్ 12 నుండి 14 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక ప్రజల్లో విద్యార్థుల్లో యువకుల్లో యువతుల్లో దాగివున్న మూఢనమ్మకాలని వ్యతిరేకిస్తూ సైన్స్ పట్ల అవగాహన పెంచుతుందని దానిలో భాగంగానే విద్యార్థులకు విద్యా భ్యాసంతో పాటు సైన్స్ పట్ల అవగాహన పెంచడం కోసం జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం సహకరించాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యురాలు బైరి గౌతమి,వై సునీత, ఫాతిమా, సరోజ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

**సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్**

నల్లగొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య): విప్లవోద్యమంలో అనేకమంది మెరికల్లాంటీ విప్లవ యోధులు, విప్లవ కార్యకర్తలు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని, వారందించిన పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శం అని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. భారత విప్లవోద్యమంలో పిడిత ప్రజలకోసం పోరాడి అమరులైన విప్లవ వీరుల సంస్మరణ సభలను నవంబర్ 1 నుండి 9 వరకు జరపాలని న్యూడెమోక్రసీ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో కామ్రేడ్ బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అరుణ పతాకం ఆవిష్కరణ చేశారు.

ఈసందర్బంగా సీపీఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ..మార్క్సిజం-లేనినిజం-మావో ఆలోచన విధానం వెలుగులో పిడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందర్, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు, చాగంటి, పొట్ల రామనర్సయ్య,జేసీఎస్, శ్రీపాద, మారోజు, రంగవల్లి, మధుసూదన్, విక్రమ్, ధర్మన్న, ఎల్లన్న, దొరన్న, బాటన్న,రవన్న, లింగన్న లాంటి అనేకమంది అమరులయ్యారని అన్నారు.

నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నగ్జల్బరీ, శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా,



నాయకులుగా అన్నిరకాల అండదండలందించి విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వక్కవంతుల సూర్యం, మొదలు పలస బిక్షం, బూరుగు అంజన్న, జన్ను సార్, గడ్డం అమృతరెడ్డి, పిడమర్తి వెంకన్న, యానాల వీరారెడ్డి, కాకి లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి, నల్లా జగదీశ్, వీసాల గోవింద్, ఏనుగుల మోహన్ లతో పాటు ఊరూరా డజండ్ల కొద్ది అమరులయ్యారని అన్నారు. వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని, దోపిడీ, పీడన, అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారని, హిమాలయ ఔన్నత్యాన్ని కప్పుకొని త్యాగాల సాళ్ళలో వేడి నేత్తురునూ చిందించారని, సామ్యవాదా పూదోటలో పరిమళాలు వెదజల్లిన వాళ్ళని. మృత్యువంటే క్రూరమైనదని తెలిసి కూడా పోరాటంలోకి ఉరికి విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించినవారని అన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె, కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను పోరాటాలవైపు కార్యోన్ముకులను చేసినవాళ్లని, భూస్వాములకు, దొరలకు, దోపిడీ దారుల ఆగడాలకు చరమగీతం పాడినోళ్లని తెలిపారు. దేశంలో కొనసాగుతున్న అర్ద వలస-అర్ద భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహ కూల్చివేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిస్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడిన అమరవీరులని వారు అందించిన విప్లవ స్ఫూర్తితో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, యువత ఉద్యమాల వైపు ఆలోచించాలని అన్నారు.

ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్తయ్య, గంగనబోయిన వీరాంజనేయులు, యస్, కె జాయిదా, చింతల అంజయ్య, దండేంపల్లి లింగయ్య, జయ ప్రకాష్, గడ్డపాటి పాపయ్య, సూరరం ముత్తయ్య, గడ్డపాటి వెంకయ్య, ముంత సత్తయ్య, బూరుగు లక్ష్మమ్మ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ స్టార్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని (మాల్) వేంకటేశ్వర నగర్ లో పోలేపల్లి వినోద్ కుమార్ గారి లైఫ్ స్టార్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం లోపాల్గొని హాస్పిటల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో వున్నా ఈ హాస్పిటల్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అదునాతున పద్దతిలో తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందుబాటులో వున్నాయని హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేదని ప్రజలందరూ గమనించాలని బీల్యా నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో పూల యాదయ్య,కాశగోని వెంకటయ్య, రామకృష్ణ,సురిగి జంగయ్య,






పడకంటి మల్లేష్,అంకంశ్రీనివాస్,గనగోని అశోక్, రాజు నాయక్, మోగుతాల దుర్గయ్య గౌడ్, కిరణ్ నాయక్, జైపాల్ నాయక్, ఇంబ్రాన్, హాస్పిటల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నం బాధాకరం

- విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- గురుకుల, పాఠశాల విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం
- 23 నెలల్లో 110 మంది విద్యార్థుల మరణం
- పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి.
- విద్యార్థులు ఇబ్బందుల పాడుతున్న ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు.
- రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది
- కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది
- రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారు
- గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు
- డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల 10వ తరగతి విద్యార్థిని మాధవి ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య): విద్యార్థిని ఆత్మహత్యాయత్నం బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల తిరుమలగిరి(సాగర్) మండలం జివి చెట్టు తండాకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మాధవి ని అయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు.23 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో 2000 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు అని



తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి లేరు అని అన్నారు.

రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది అని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని అన్నారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ రమేష్, బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,జనీబాబా,యువజన విభాగం పట్టణ అద్యక్షులు పొట్ట మదు,బాబా,అఫ్రోజ్,వెంకటేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

**-ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా వ్యాప్తంగా మెంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు శనివారం నాడు స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి, లేదంటే ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ తుపాన్ ఊహించ లేనిది, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది అని ఆయన అన్నారు.ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు అని ఆయన పేర్కొన్నారు.ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని పేర్కొన్నారు.రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మాన వతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నిజంగా ప్రేమిస్తే, వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు.మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

# శ్రీ శ్రీ శ్రీ ధ్యనాంజనేయ స్వామివారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం

**కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్**

**దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణం 18 వ వార్డులో నూతనంగా కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం



నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనారు.

# ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

**-దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు



శనివారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, మకాం చంద్రమౌళి, జనీబాబ,రమావత్ తులసిరామ్, పొట్ట మధు,బాబా, మాడం రాములు, గండూరిపాల్గొన్నారు లక్ష్మణ్,లోకేష్, ఇద్దిరములు, ఇస్తారీ,శ్రీను,వెంకట్,అంజి,తదితరులు పాల్గొన్నారు

# బీసీల 42% రిజర్వేషన్ అమలుకై నిర్వహించిన ర్యాలీకి సంఘిభావం తెలిపిన కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వరలో బీసీల రిజర్వేషన్ సాధనకై నిర్వహించిన ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన 42%రిజర్వేషన్ కల్పించాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నియేజక వర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, కాశగోని వెంకటయ్య, రామకృష్ణ, సురిగి జంగయ్య గౌడ్, వేంకటేశ్వర్లు , అంకం శ్రీనివాస్,మోగుతాల దుర్గయ్య గౌడ్, పడకంటి మల్లేష్,గనగోని అశోక్,అజిమ్ భాషి,వినిత్, సాయి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



# అక్కల వర్షాలకు పంట నష్టపోయిన వరి, పత్తి రైతులకు ఎకరాకి వరికి 30000, పత్తికి 40000 చెల్లించాలి

**తడసి మొలికెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ డిమాండ్**

**చౌటుప్పల్, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తక్షణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ గారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు. శనివారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు చౌటుప్పల మండల కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య గారి అధ్యక్షతన ఈ సమావేశానికి ఎండి జాంగిర్ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండ లంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు.



కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసి కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసినారు.

గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని జాంగిర్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ పొట్ట శ్రీను జక్కిడి దేవేందర్ రెడ్డి బోదాస్ వెంకటేష్ కొండే శ్రీశైలం చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యన్‌జి కళాశాలలో మరొకసారి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్



**నల్లగొండ,నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ నాగార్జున కళాశాల కు జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌ను నిర్వహించే అవకాశం లభించడం పట్ల కళాశాల కు గౌరవం పెరిగిందని కళాశాల ప్రిన్సిపాల్, వికసిత్ భారత్ చైర్మన్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం పట్టణములోని ఎన్జీ కళాశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాకు నోడల్ కళాశాలగా నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎంపిక చేయబడింది అని అన్నారు.

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ అన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖ ఆధ్వర్యంలో, యువతను జాతీయ చైతన్యంతో సన్నద్ధం చేయడానికి ఈ యూత్ పార్లమెంట్ పోటీలు దేశవ్యాప్తంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహించబడుతున్నాయని, తెలిపారు.ఈ పోటీ యువతకు ప్రజాస్వామ్య విలువలు నేర్చుకునే వేదిక అని మన దేశ భవిష్యత్తు వారి చేతుల్లో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే చివరి తేదీ నవంబర్ 10, వరకు చేసుకోవచ్చని 18 నుండి 25 సంవత్సరాలు ఉండాలని అన్నారు. ప్రతి అభ్యర్థి 3 నిమిషాల ప్రసంగం ఇవ్వాలని సూచించారు. తెలుగు, హిందీ లేదా ఇంగ్లీష్ భాషలలో మాట్లాడవచ్చని ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి పది మందిని ఎంపిక చేస్తారని ఆపై జాతీయ స్థాయికి వెళ్తారన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను ఆశీర్వదించండి

- **నవీన్ యాదవ్ విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి.**
- **కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది.**
- **నవీన్ యాదవ్ గెలిస్తే మన మధ్యే ఉంటారు.**
- **నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై మీ అమూల్యమైన ఓటు వేయగలరు.**
- **రహ్మత్ నగర్ డివిజన్లో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం.**

**దేవరకొండ నవంబరు 1(వార్త వేదిక సూర్య):**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మమత్ నగర్ డివిజన్ లోని 98,116 బూత్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తూ నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని అభ్యర్థించిన దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ






చేస్తున్నాం అని అన్నారు

అలాగే నూతన రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు, మహిళామణులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగాల భర్తీ ఇలా ఎన్నో పథకాలు చేపట్టాం అని తెలిపారు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరం అని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారు. 11వ తేదీన జరగబోయే ఉపఎన్నికలో ఈ విశ్వాసం ఓటు రూపంలో ప్రతిఫలించి, నవీన్ యాదవ్ ఘన విజయం సాధిస్తారు అని తెలిపారు

# ఆత్మ హత్యయత్నానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని మాధవిని టార్చర్ పెట్టిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలి**

**అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు**

**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పెంచికల్పహాడ్ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల పాఠశాల కళాశాలలో తేదీ 31.10. 2025 నాడు సభావాట్ మాధవి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని గురుకుల పాఠశాలలో అక్కడ ఉన్న కొందరు ఉద్యోగస్తులు స్టాప్ వేధించి టార్చర్ పెట్టారని డెటాల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న మాధవి ని అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు గారు దేవరకొండ వైద్య విధాన పరిషత్ గవర్నమెంట్ హాస్పటల్ లో పరామర్శించారు



విద్యార్థిని మాధవి పై టార్చర్ పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని ఉన్నత అధికారులను ఒక ప్రకటనలో కోరినారు మాధవితో పాటు వారి తల్లిదండ్రులను సభావాట్ బాలాజీ తల్లి కళ బాబాయ్ మోహన్ గార్లకు మనోధైర్యం చెప్పారు డాక్టర్లు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరినారు

# ఆర్‌సిఓను సస్పెండ్ చేయాలి

**-విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన ఉపాధ్యాయులను వీధుల నుంచి తొలగించాలి**

**-విద్యార్థిని మాధవి ఆత్మహత్య గల కారణాలు తెలుసుకొని విలేకరులతో మాట్లాడిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):** ఆర్ సి ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవర కొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల తిరుమల గిరి (సాగర్) మండలం జివి చెట్టు తండాకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మాధవిని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పరామర్శిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంకు కారకులైన ఉపాధ్యాయు లను వీధుల నుంచి తొలగించాలి వారు డిమాండ్ చేశారు. ఆర్ సి ఓ పరివేక్షణ లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారి ఆరోపించారు. తక్షణమే ఆర్ సి ఓ ను, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి లేరు అని అన్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆద ర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేనావత్ నాగార్జున, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు, జమీర్ బాబా,తదితరులు ఉన్నారు





# మృతుని కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, నవంబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు అయినటువంటి పెడకంటి వెంకటేశం మృతి చెందరు వారి కుటుంబ సభ్యులకు అండగా హనుమాన్ యూత్ సభ్యులు 30000/- ఆర్థిక సాయం శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ సభ్యులు చప్పిడి హరీష్ రెడ్డి ,పొన్నాల శివ, చప్పిడి శ్రీనాథ్ రెడ్డి, పబ్బు వినోద్ కుమార్,గుంకల మహేష్ యాదవ్, శంభు ప్రశాంత్,వజ్రాల ప్రవీణ్, ఎండి. యూసఫ్, ఈ. మురళి, కె. శ్రీకాంత్, ఓ. రాజు, పి. కొండల్ రెడ్డి, కె. శివ, టీ. సూర్య, బి.గోపి, ఎన్నో అఖిల్, ఎస్ సత్యనారాయణ, ఎస్. రాజు, సోనూ నాయక్, శివ రెడ్డి, తడక అమర్, పిల్లలమరి చంద్రమౌళి, కె. మధు, పొడుగు శ్రీశైలం, శ్రీకాంత్, యోగీ, బి. రాజు, నరేష్ యాదవ్, పి. సాయి కుమార్ తదితరులు పాల్గొనారు.

# ధర్మ యుద్ధ సభ కరపత్రాన్ని నాంపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరణ: సుధాకర్ మహారాజ్

**నాంపల్లి అక్టోబర్ 01(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో తేదిబీ01-11-2025న BC,SC,ST-JAC మండల నాయకులు ఇరిగి.చిరంజీవి గారి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ ఎస్టీ-JAC జిల్లా నాయకులు సుధాకర్ గారు పాల్గొని మాట్లాడుతూ నేడు తెలంగాణలో వున్న 90% ప్రజలైన బీసీ, ఎస్సీ,ఎస్టీ ప్రజలకు విద్య, ఉపాధి, భూమి,వైద్యం, రాజ్యం లేవు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ మరియు రాజ్యాధికార JAC ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో జరుగు ధర్మ యుద్ధ సభకు BC SC ST విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రజలు స్వశక్తి స్వధర్మంతో పాల్గొని ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ ఎస్టీ మండల నాయకులు, చిరంజీవి, ప్రశాంత్,సందీప్,ప్రభు, నవీన్,వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

### మూడో టీ20లో విజయంపై

# భారత్ కసరత్తు

**టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?**

**వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్**

**అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం**

**హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే ఛాన్స్**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హెూబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు. మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.




**ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

# ప్రపంచ కప్ ఫైనల్ విజేతగా నిలిచేనా!?

**ఓపెనింగ్ జోడీపైనే అందరి దృష్టి**

మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు మధ్య డివై పాటిల్ స్టేడియంలో తలపడనున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా సెమీ-ఫైనల్‌లో చరిత్ర సృష్టించి ఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 339 పరుగుల టార్గెట్ ఛేదించి టైటిల్ రేసులోకి వచ్చింది. మహిళల వన్డే చరిత్రలో ఇది అతిపెద్ద రన్ ఛేజింగ్. 7 సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించి భారత మహిళల జట్టు 3వసారి వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా ఫైనల్ చేరింది. టైటిల్ మ్యాచ్‌లో డివై పాటిల్ స్టేడియం పిచ్ రిపోర్ట్ కీలకం కానుంది. రెండు జట్ల ప్లేయింగ్ 11 మరియు మ్యాచ్ ప్రిడిక్షన్ వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. సెమీఫైనల్‌లో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించింది. ఫైనల్‌లో కూడా మంధాన, హర్మన్ ప్రీత్, జెమీమా నుంచి ఈ తరహా ప్రదర్శనను ఆశిస్తున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టోర్నమెంట్‌లో రెండు, మూడు మ్యాచ్ లలో కీలక ఇన్నింగ్స్ ఆడినా జట్టు ఓటమిపాలైంది. కానీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు చేసి ఆకట్టుకుంది. ప్రతీకా రావల్ గాయంతో మరో ఓపెనర్ షెఫాలీ వర్మ భారత జట్టులోకి వచ్చింది. అయితే సెమీఫైనల్‌లో ఆమె కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో గెలవాలంటే షెఫాలీ, మరో ఓపెనర్ స్మృతి మంధానా మంచి ఓపెనింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. వీరిద్దరూ ఎటాకింగ్ బ్యాటింగ్ తో మొదలుపెట్టాలని అంతా ఆశిస్తున్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుంది. మొదట్లోనే భారత బౌలర్లు ఆమెను కట్టడి చేయాలి. లేకపోతే ఆమె సమస్యగా మారవచ్చు. సెమీఫైనల్‌లో ఆమె 169 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ మొట్లోనే సఫారీల వికెట్లు తీస్తే ప్రయోజనం ఉంటుంది. నల్లపురెడ్డి చరణి పరుగులు నియంత్రించడంలో సక్సెస్ అవుతోంది. దీప్తి శర్మ సెమీఫైనల్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చింది. కానీ టోర్నమెంట్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రదర్శనలో రాణించింది. డివై పాటిల్ స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కనుక ఫైనల్‌లో హై స్కోరింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశం ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 220. వాతావరణం విషయానికి వస్తే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు 25 శాతం వర్షం పడే అవకాశం ఉంది. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఈసారి కొత్త ప్రపంచ ఛాంపియన్ జట్టును చూడనున్నాం. ఇరు జట్లు ఇప్పటివరకు ఒక్క టైటిల్ గెలవలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ అండ్ టీమ్ టైటిల్ గెలిచే అవకాశం 70 శాతం కంటే ఎక్కువ. భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఇదే స్టేడియంలో ఓడించింది. హర్మన్‌ప్రీత్, జెమీమా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హెడ్ టు హెడ్ గణాంకాల్లో భారత్ ముందంజలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుంది. ఆ జట్టు తొలిసారిగా ఫైనల్ ఆడుతోంది. దాంతో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ నవంబర్ 2న డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు స్టార్ట్ అవుతుంది. టాస్ 2:30 గంటలకు వేస్తారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో, లైవ్ స్ట్రీమింగ్ జియోహెూట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీని చివరి సారిగా ఆస్ట్రేలియా పురుషుల జట్టు గెలవగా.. మహిళల టీమ్ అదే ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఐదు ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియా జట్లు బరిలోకి దిగగా.. ఒక్క టోర్నీ కూడా గెలవలేకపోయింది. అయితే ఆసీస్‌కు టైటిల్ శాపం తగలిందని, దాంతో ట్రోఫీని గెలవలేకపోతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. పురుషుల వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆసీస్ స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాలు పెట్టి దిగిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. అప్పట్లో ఈ ఫొటోపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టైటిల్ కాళ్లు పెట్టడం ఏంటని నెటిజన్లు మండిపడ్డారు. కాళ్లు పెట్టి ట్రోఫీని




క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఎంత పవర్‌ఫుల్ జట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పురుషుల క్రికెట్ అయినా.. మహిళల్లో అయినా ఆస్ట్రేలియా జట్టుకు తిరుగు లేదు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ టైటిళ్లన్నీ గెలవడంతో పాటు అత్యధిక ట్రోఫీలు అందుకున్న ఏకైక టీమ్‌గా ఆసీస్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 6 వన్డే ప్రపంచకప్(1987, 1999, 2003, 2007, 2015, 2023)ట్రోఫీలను గెలుచుకున్న ఆస్ట్రేలియా.. ఒక టీ20 ప్రపంచకప్ (2021), వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2023), రెండు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ(2006, 2009), ఐసీసీ సూపర్ సిరీస్(2005)తో మొత్తం 11 టైటిళ్లను అందుకుంది. ఆస్ట్రేలియా మహిళల జట్టు 13 సార్లు ఐసీసీ టైటిల్స్ అందుకుంది. వన్డే ప్రపంచకప్‌ను(1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022) ఏడు సార్లు గెలిచిన ఆసీస్ మహిళల టీమ్.. 6 సార్లు(2010, 2012, 2014, 2018, 2020, 2023) టీ20 ప్రపంచకప్ గెలుచుకుంది. ఇంత ఘనమైన రికార్డ్ ఉన్న ఆస్ట్రేలియా జట్లు గత రెండేళ్లుగా ఐసీసీ టైటిల్ అందుకునేందుకు తడబడుతున్నాయి. భారత్


అవమానించడంతోనే ఆ జట్టుకు మరో ట్రోఫీ దక్కడం లేదని తాజాగా నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ టోర్నీ తర్వాత జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో ఆస్ట్రేలియా లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్లో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికా చేతిలో ఖంగుతిన్నది. తాజాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను చేజార్చుకుంది. 339 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేక పోయిన ఆసీస్.. మూడు ఈజీ క్యాచ్‌లను వదిలేసింది. ఫీల్డింగ్‌కు పెట్టింది పేరు అయిన ఆసీస్.. క్యాచ్‌లు వదిలేయడంతో నెటిజన్లు అవాక్కయ్యారు. ట్రోఫీపై కాలు పెట్టిన పాపమే ఆసీస్‌ను వెంటాడుతుందని అభిప్రాయపడుతున్నారు.

**భారత జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

షెఫాలీ వర్మ, స్మృతి మంధానా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, నల్లపురెడ్డి చరణి, రేణుకా సింగ్.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అందరూ ముందుకు రావాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం కావాలని కోరుతూ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో బాపు ఘాట్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నేతల ప్రార్థనలు & పూజ్య బాపూజీ స్మృతి భజన కార్యక్రమం
- అసెంబ్లీలో పాస్ అయిన బీసీ రిజర్వేషన్ల బిల్లును బాపూజీ ఘాట్ పై పెట్టి ప్రార్థనలు చేసిన నేతలు
- బాపు ఘాట్ వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయ ప్రకాష్, బాల లక్ష్మీ ,ఇతర ముఖ్య నేతలు




**హైదరాబాద్:** బాపు ఘాట్ దగ్గర తెలంగాణ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో గాంధీజీ ఆలోచన విధానం మేరకు శాంతియుతంగా ఇక్కడ కార్యక్రమం చేపట్టడం జరిగింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా అందరి మనసులు మారాలని ఇక్కడ ప్రార్థనలు చేయడం జరిగింది. మహాత్మా గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం చట్ట పరంగా ,న్యాయ పరంగా చేయాల్సినవి చేసి గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపించడం జరిగింది

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనులు ఏ విధంగా ఉద్యమం చేశారో, ఇప్పుడు కూడా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి సకలజనులు ఇటీవల ఐక్యంగా బంద్ నిర్వహించి కార్యాచరణ తీసుకోవడం జరిగింది. శివుని పటంలో పాము , నంది , నెమలి, ఎలుక వీటన్నిటికి ఒకదానికి ఒకటి పడవు. కానీ శివుడి దగ్గర కలిసి ఉంటాయి.

ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అందరూ ముందుకు రావాలి. అన్ని రాజకీయ పార్టీలుగా వ్యక్తులుగా ,ప్రజా ప్రతినిధులు గా ,రాజకీయ నాయకులుగా వేరు. ఈ కార్యాచరణ సాధించడానికి అందరూ ఐక్యంగా అన్ని వర్గాలు మనం రిజర్వేషన్లు సాధించుకోవాలి.

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో 42 శాతం రిజర్వేషన్లు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోతున్నాం. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశానికి రోల్ మోడల్‌గా ఉండాలి

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- జనం బాట పూర్తైన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదు
- ఇప్పుడు నేను ఫ్రీ బర్డ్‌ని
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**కరీంనగర్:** రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉంది. మా ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే. మేము ప్రజల గొంతుకగా మారుతాం. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయిన పట్టించుకుంట లేరు. వరంగల్ నగరమంతా నీటిలో మునిగితే పోరాటం చేయాల్సి పార్టీలు పట్టించుకుంట లేవు.

జాగృతి రాజకీయ వేదికే. మేము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడాం. జాగృతి ది తెలంగాణ లైన్. మేము ప్రజలకోసమే పోరాడుతాం. మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు చేయాల్సినంత పోరాటం చేయలేదు. రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదు. మోడీ కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇంకా రెండు నెలల సమయం కోరుతున్నారు. అంటే వాళ్లు ఈ విషయాన్నిఇంకా సాగదీసే ప్రయత్నంలో ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి మండలిలో లో నేను మాట్లాడితేనే సీఎం 700 కోట్లు ఇచ్చారు. ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని చెప్పి చేయటం లేదు.

ఏపీకి 23 మంది సీఎంలు అయితే ఒక్క బీసీ గానీ, మహిళ గానీ ఎందుకు సీఎం కాలేదు? నా రాజీనామాను యాక్సెప్ట్ చేయమని నేను కోరాను. నా రాజీనామా యాక్సెప్ట్ చేస్తే ఆరు నెలల లోపు ఎమ్మెల్సీని చేయాలి అనేది వారి ఆలోచన కావొచ్చు. ఛైర్మన్ నా రాజీనామా పై నాతో కాకుండా చిట్ చాట్ లో మాట్లాడుతున్నారు. మరొక సారి ఆయనతో మాట్లాడి రాజీనామా యాక్సెప్ట్ చేయమని కోరుతా.

నన్ను వారి బాణం, వీరి బాణం అని అంటున్నారు. కానీ నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. వీలైనంత తొందరగా సామాజిక తెలంగాణ, బీసీ రిజర్వేషన్లు పూర్తి కావాలని కోరుకుంటున్నా. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు మేలు జరుగుతుంది. తెలంగాణలో 69 మంది మహిళ ఎమ్మెల్యేలు అవుతారు.

ఇంకా ఎన్నాళ్లు ఇతర దేశాలలో ఉద్యోగాల కోసం వెళ్తాం. అమెరికా, దుబాయ్ వాళ్లు మనల్ని వెళ్లగొడుతున్నారు. మనం ఉన్నచోట ఉద్యోగాలు లేవు. ఇప్పుడు విప్లవాత్మక మార్పు రావాల్సిన అవసరముంది. నేను, హరికృష్ణ అనే అధికారి కృషి చేస్తే తెలుగుకు ప్రాచీన హెూదా వచ్చింది. తెలుగుకు ప్రాచీన హెూదా కోసం కొట్లాడినం, ఆరాట పడ్డం. గతంలో నేను ఏమీ అనలేని బంధనాలు ఉండేవి. ఇప్పుడు నేను ఫ్రీ బర్డ్ ని.

ఇక్కడ ఏర్పాటు చేసిన ఐటీ టవర్ లో కంపెనీలు పారిపోయాయి. మంత్రి శ్రీధర్ బాబు దీనిపై దృష్టి పెట్టాలి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఏమీ పట్టించుకోవటం లేదు. ఆర్టీసీ లో చిన్న చిన్న కారణాలకే 11 వందల మందిని తీసేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ 3 వందల మంది కార్మికులను తీసేశారు. వారంతా రోడ్డున పడ్డారు. వారిని మళ్లీ రిక్రూట్ చేసుకోవాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక రావటంతో ఎమర్జెన్సీగా మైనార్టీకి మంత్రి పదవి ఇచ్చారు. అదే ఎమర్జెన్సీ లో మైనార్టీ ల కోసం ఏటా 2 వేల కోట్లు ఖర్చు చేయాలి. అంతే ఎమర్జెన్సీగా మైనార్టీ రిజర్వేషన్లు అమలు చేయాలి.

### 83 క్రిమినల్ కేసుల రేవంత్ సీఎం ఉంటే

# రౌడీలు ఇలాగే రెచ్చి పోతారు..

- బాబా ఫసీయుద్దీన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి
- సీతక్క, ఎంపి మల్లు రవి, రేవంత్‌తో తిరుగుతూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు
- ఫసీయుద్దీన్ బయట ఉంటే బోరబండలో ఎన్నికలు సజావుగా సాగవు
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**హైదరాబాద్:** బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ ఎమ్మెల్సి శంభీపూర్ రాజు మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన సర్దార్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ రోజు బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ను కలిశారు.

ఈ సందర్భంగా డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమన్నారంటే.. బాబా ఫసీయుద్దీన్ ను వెంటనే అరెస్ట్ చేయాలి. ఆయన వేధింపుల వల్ల సర్దార్ అనే వ్యక్తి బిల్డింగ్ మూడో ఫ్లోర్ నుండి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చనిపోయి 5 నెలలు దాటినా ఇప్పటికీ పోలీసు విచారణ పూర్తి కాలేదు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల నుండి స్టేట్ మెంట్ రికార్డు చేసిన తర్వాత కూడా ఇప్పటికీ నిందితుడిని అరెస్ట్ చేయలేదు.

బాబా ఫసీయుద్దీన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క, ఎంపి మల్లు రవి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తిరుగుతూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. కాంగ్రెస్ మీటింగ్ లకు రాకపోతే, సర్దార్ కు పట్టిన గతే మీకు కూడా పడుతుందని అందరినీ బెదిరిస్తున్నారు.

నా మీద ఎన్ని కేసులు పెట్టినా నన్ను ఏం చేయలేరంటూ మాట్లాడుతున్నారు. ఫోన్‌లో బెదిరించినా రికార్డింగ్ ఉన్నా, 5 నెలలుగా పోలీసులు ఏమీ చేయడం లేదు. 83 క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే రౌడీలు ఇలాగే రెచ్చి పోతారు. పైగా నిందితునికి ప్రభుత్వం గన్ మెన్లను ఇచ్చింది. బాబా ఫసీయుద్దీన్ ఆగడాలు దారుణంగా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే వేధింపులకు గురిచేస్తున్నారు. గంజాయి బకెట్లు ఇంట్లో పెట్టి అక్రమ కేసులు పెట్టిస్తామని బెదిరిస్తున్నారు. రైతులకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తే, కేసు పెట్టి నల్ల బాలు,దిలీప్,కొణతం,గౌతమ్ లను అరెస్ట్ చేసిన పోలీసులకు బాబా ఫసీయుద్దీన్ మాత్రం దొరకడం లేదు.

కనీసం అతన్ని అరెస్ట్ చేయడం లేదు, బైండోవర్ చేయడం లేదు, కనీసం పోలీస్ స్టేషన్ పిలిపించడం లేదు. బాబా ఫసీయుద్దీన్ బయట ఉంటే బోరబండలో ఎన్నికలు సజావుగా సాగవు. అందుకే అతన్ని అరెస్ట్ చేసి,రౌడీ షీట్ ఓపెన్ చేయాలి,పిడి యాక్ట్ పెట్టి బైండోవర్ చేసి జైలుకు పంపించాలి. బాబా ఫసీయుద్దీన్ కు గన్ మెన్ల ను ఇవ్వడం పై ఎన్నికల కమీషన్, హైదరాబాద్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ను కూడా కలుస్తాం.

### మోదీకి గిరిజన వర్గాలపై

# ప్రత్యేకమైన అనుబంధం, గౌరవం

- బిజెపి ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

**హైదరాబాద్:** గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ 9 నుండి 16 వరకు దేశవ్యాప్తంగా "జనజాతీయ గౌరవ్ దివస్" వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించారు. ఈ సమావేశానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఏమన్నారంటే.. భగవాన్ బిర్సా ముండా గిరిజన హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు. బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటు చేసి, గిరిజన సమాజానికి ఆరాధ్యదైవంగా నిలిచారు. ఆయన పోరాట స్ఫూర్తి మన అందరికీ స్ఫూర్తిదాయకం.

గతంలో విస్మరించబడిన గిరిజన సమాజం, వారి గొప్ప సాంస్కృతిక వారసత్వం, కృషిని గుర్తిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి సంవత్సరం జనజాతీయ గౌరవ్ దివస్‌ను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మోదీకి గిరిజన వర్గాలపై ప్రత్యేకమైన అనుబంధం, గౌరవం ఉంది. వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

ప్రధానమంత్రి మోదీ గిరిజన నాయకులు, కళలు, సంస్కృతులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు కృషి చేస్తూ, ప్రపంచ నాయకులకు గిరిజన కళాఖండాలను అందించడం ద్వారా భారత గిరిజన సంస్కృతుల పట్ల ప్రపంచవ్యాప్తంగా గౌరవం పెంచారు.




కార్యశాలలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ , జిల్లా ఇంచార్జీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కొత్త అనుభూతిని పంచిన బాహుబలి..ది ఎపిక్

'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేమీ జోడించలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏమీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తున్నప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేమీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు.

'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం 'ది ఎపిక్'కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది. రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది.

DVV ENTERTAINMENT

# దర్శకుడు ప్రశాంత్ వర్మతో డీల్ చేసుకోలే: డివివి సంస్థ

దర్శకుడు ప్రశాంత్ వర్మకు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపార పరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసేముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.



## పెద్ది కొరియోగ్రాఫర్‌గా

# జానీమాస్టర్

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం



ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'మీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వేడుకగా నారా రోహిత్ వివాహం

## హాజరైన నారా చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యాడు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష



మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్‌లో నారా రోహిత్- శిరీష్‌ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి-2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు.

అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాల కృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గొని వధూవరులను దీవించారు.



# నిరాడంబరంగా నటుడు అల్లు శిరీష్ నిశ్చితార్థం

నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలతోపాటు కొద్దిమంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో శిరీష్- నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. చిరంజీవి, నాగబాబు, రామ్‌చరణ్, వరుణ్ తేజ్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి సందడి చేశారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

# కపూర్ ఫ్యామిలీపై డాక్యుమెంటరీ

బాలీవుడ్ స్టార్ కుటుంబం కపూర్ ఫ్యామిలీకి సంబంధించి నెట్‌ఫ్లిక్స్ వేదికగా డాక్యుమెంటరీ సిరీస్ రాబోతుంది. 'డైనింగ్ విత్ ది కపూర్స్' అనే పేరుతో రూపొందిన ఈ ఫ్యామిలీ డాక్యుమెంటరీ నవంబర్ 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ డాక్యుమెంటరీలో కపూర్ కుటుంబానికి చెందిన అగ్ర నటులు రణ్‌బీర్ కపూర్, కరీనా కపూర్ ఖాన్ తదితర ప్రముఖులు తమ కుటుంబ అనుబంధాలు, జ్ఞాపకాలు, బాల్యం గురించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకోనున్నారు. బాలీవుడ్ లెజెండ్ రాజ్ కపూర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఈ కుటుంబంలోని ప్రస్తుత తరం స్టార్స్ జీవిత విశేషాలు అభిమానులకు ఆసక్తికరంగా మారనున్నాయి.




# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్

నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండులైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర మీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.





Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**